ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక


సంపుటి - 03 సంచిక -142 పేజీలు - 04 వెల - 04/- సోమవారం 29 జూన్ 2026



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# జనసేన పార్టీ సారదుల కమిటీ సమావేశంలో పాల్గొన్న పిచ్చికె రాజశేఖర్.











**ఆంధ్ర ప్రగతి మంగళగిరి జూన్ 28:** శనివారం నాడు మంగళగిరి సికే కన్వెన్షన్ హాల్లో జనసేన పార్టీ నిర్మాణ సారధుల సమాచార సేకరణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హాజరయ్యారు.ఈ సమావేశంలో ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను , నంద్యాల జిల్లా జనసేన పార్టీ నిర్మాణ సారధుల సమాచార సేకరణ కమిటీ అధ్యక్షులు మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలసౌరినీ ,మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డిని, ఏపీ ఎమ్మెస్ ఐడిసి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావుని , కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ ని , ఎమ్మెల్సీ హరి ప్రసాద్ ని నంద్యాల పార్లమెంట్ నిర్మాణ సారధుల సమాచార సేకరణ కమిటీ సభ్యుడు పిచ్చికె రాజశేఖర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ ఈనెల 29వ తేదీ నుంచి మొదలు కానున్న జనసేన పార్టీ జిల్లా కమిటీలు మరియు నియోజకవర్గ స్థాయి కమిటీలు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం గురించి వివరంగా తెలుసుకోవడం జరిగిందన్నారు.రేపటి నుంచి మొదలవుతున్న దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియలు ప్రతి ఒక్క జనసేన పార్టీ నాయకుడు పాల్గొని తమ పరిధిలోని పదవులకు దరఖాస్తు సమర్పించుకోవాలని కోరారు. ఈ అవకాశం కల్పించిన ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింతా సురేష్ బాబుకు ధన్యవాదాలు తెలియజేశారు.

# పోలియో చుక్కలు వేయిద్దాం
## పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దాం.

..డోన్ మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్.

..డోన్ పోలియో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చెన్నకేశవులు.

..సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫీ.



**ఆంధ్ర ప్రగతి డోన్ జూన్ 28:** డోన్ పట్టణంలోని పోలియో సెంటర్లను పర్యవేక్షించిన డోన్ మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్, డోన్ పోలియో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చెన్నకేశవులు, సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి లు పిల్లలకు పోలియో చుక్కలు వేసి పుట్టిన ప్రతి బిడ్డకు పోలియోచుక్కలు కచ్చితంగా వేయించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా డోన్ మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ డోన్ పోలియో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చెన్నకేశవులు, సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమంలో 0-5 సంవత్సరాలలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, మీరు వేయించే రెండు పోలియో చుక్కలు మీ పిల్లల నిండు జీవితానికి సంపూర్ణ ఆరోగ్యానికి వెలుగుదివ్వెలు అవుతాయని పోలియో చుక్కలు వేయిద్దాం పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వే మెడికల్ ఆఫీసర్ జే. ప్రియదర్శిని,హెల్త్ ఇన్ స్పెక్టర్ విజయ్ కుమార్, హెల్త్ సెక్రటరీస్, ఆశ వర్కర్లు, అర్బన్ హెల్త్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోటా పోటీగా మద్యం విక్రయాలు.




**ఆంధ్ర ప్రగతి మహానంది జూన్ 28:** మహానంది మండలం లోని వివిధ గ్రామాల్లో పోటాపోటీగా మద్యం విక్రయాలు బెల్ట్ షాపుల ద్వారా నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఎన్నడూ లేని విధంగా గత కొంతకాలం నుంచి ఈ ప్రక్రియ కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో మద్యం విక్రయాలు పార్టీలకు అతీతంగా కొనసాగుతున్నట్లు సమాచారం. సిండికేట్ గా మారిన మండలంలోని మద్యం షాపుల యజమానులు క్వార్టర్ బాటిల్ పై 10 రూపాయలు పైనే తీసుకుని అనధికారికంగా బెల్ట్ షాపులకు చేరవేస్తున్నట్లు తెలుస్తుంది. గ్రామాల్లో దీన్ని అధిగమించి ఒక్కొక్క క్వాటర్ బాటిల్ పై 40 నుంచి 50 రూపాయల వరకు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. గ్రామాల్లో పుట్టగొడుగుల్లా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న సంబంధిత ఎక్సైజ్ శాఖ చోద్యం చూస్తుందని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.

# మన్ కీ బాత్ వీక్షించిన నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు.

..జిల్లా కార్యాలయంలో నాయకులతో కలిసి ప్రధానమంత్రి ప్రసంగం వీక్షణ.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 28:** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహించిన 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని నంద్యాల జిల్లా బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆదివారం వీక్షించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి దేశాభివృద్ధి, స్వచ్ఛ భారత్, పర్యావరణ పరిరక్షణ, యువత సాధికారత, ఆత్మనిర్భర్ భారత్, ప్రజల భాగస్వామ్యంతో దేశ ప్రగతి వంటి పలు అంశాలపై చేసిన సూచనలు ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని అభిరుచి మధు అన్నారు. దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని ప్రధానమంత్రి ఇచ్చిన సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

ప్రధానమంత్రి చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నాయని పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేలా కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా, పట్టణ, మండల స్థాయి బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ సారదుల సమావేశంలో పాల్గొన్న దొడ్డ సురేష్ చౌదరి.




**ఆంధ్ర ప్రగతి మంగళగిరి జూన్ 28:** మంగళగిరి సికే కన్వెన్షన్ హాల్లో జనసేన పార్టీ నిర్మాణ సారధుల సమాచార సేకరణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హాజరయ్యారు.ఈ సమావేశంలో ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను , నంద్యాల జిల్లా జనసేన పార్టీ నిర్మాణ సారధుల సమాచార సేకరణ కమిటీ అధ్యక్షులు మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలసౌరినీ , మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్యనీ, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డిని, ఏపీ ఎం ఎస్ ఐ డి సి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావుని నంద్యాల పార్లమెంట్ నిర్మాణ సారధుల సమాచార సేకరణ కమిటీ సభ్యుడు దొడ్ల సురేష్ చౌదరి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సురేష్ చౌదరి మాట్లాడుతూ ఈనెల 29వ తేదీ నుంచి మొదలు కానున్న జనసేన పార్టీ జిల్లా కమిటీలు మరియు నియోజకవర్గ స్థాయి కమిటీలు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం గురించి వివరంగా తెలుసుకోవడం జరిగిందన్నారు.రేపటి నుంచి మొదలవుతున్న దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియలు ప్రతి ఒక్క జనసేన పార్టీ నాయకుడు పాల్గొని తమ పరిధిలోని పదవులకు దరఖాస్తు సమర్పించుకోవాలని కోరారు. ఈ అవకాశం కల్పించిన ఉమ్మడి జిల్లాల కోఆర్డినేటర్ చింతా సురేష్ బాబుకు ధన్యవాదాలు తెలియజేశారు.

## గాడిద, మేక పాలు తాగి అందరినీ ఆశ్చర్యపరిచిన ఆదోని ఎమ్మెల్యే!

**ఆంధ్ర ప్రగతి ఆదోని జూన్ 28:**

కర్నూలు జిల్లా ఆదోని బీజేపీ ఎమ్మెల్యే పార్థసారథి తన నియోజకవర్గ పర్యటనలో అందరినీ ఆశ్చర్యపరిచారు. ప్రజల సమస్యలు తెలుసుకునే కార్యక్రమంలో భాగంగా ఆయన వీధిలో విక్రయిస్తున్న గాడిద పాలు, మేక పాలు తాగి వార్తల్లో నిలిచారు.

'ప్రజల కోసం మీ ఎమ్మెల్యే' పేరుతో పార్థసారథి పట్టణంలోని వివిధ కాలనీల్లో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో అరుణ్ జ్యోతి నగర్‌లో పర్యటిస్తుండగా, గాడిద పాలు అమ్ముతున్న ఒక వ్యక్తిని చూసి ఆప్యాయంగా పలకరించారు. అతని వ్యాపారం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం అతని వద్ద గాడిద పాలను కొనుగోలు చేసి అక్కడికక్కడే తాగారు.

ఆ తర్వాత మహాత్మా గాంధీ నగర్‌లో పర్యటిస్తున్నప్పుడు, మేకల కాపరి శివన్నను చూసి ఆయన వద్దకు వెళ్లారు. అతని జీవన పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం తానే స్వయంగా ఒక మేక పాలు పితికి తాగారు.

# జిల్లా వ్యాప్తంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహణ.

..అనుమానితులు, నేర చరిత్ర గలవారు,రౌడీ షీటర్ల ఇళ్లలో సోదాలు. . ..చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరిక.

..పోలీస్ వారి సహాయం కొరకు 100/112 టోల్ ఫ్రీ నంబర్లకు కాల్ చేసి సహాయం పొందవచ్చు.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జూన్ 28:** నంద్యాల జిల్లా వ్యాప్తంగా నేర నియంతరణ,శాంతిభద్రతల పరిరక్షణ, మాదకద్రవ్యాల నియంతరణ లక్ష్యంగా మరియు ప్రజల రక్షణ వారి భద్రతకు భరోసా కల్పించేందుకు ఆపరేషన్ వజ్రపహార లో భాగంగా కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా వ్యాప్తంగా వివిద పోలీసు స్టేషన్ ల పరిదులలో పోలీసు అధికారులు వారి సిబ్బంది సహాయంతో నేటి తెల్లవారుజామున కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్ నిర్వహించడం జరిగింది.

ఈ ఆపరేషన్ లో సరైన ధ్రువపత్రాలు లేని పలు మోటార్ సైకిల్ లకు జరిమాన విధించడంతోపాటు అక్రమంగా మద్యం కలిగి ఉన్న వ్యక్తులను అరెస్టు చేసి బాటిల్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ నేరాలను ముందస్తుగా అరికట్టి గ్రామాలలో శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై నిఘా కొరకు, ప్రజల రక్షణ వారి భద్రతకు పోలీసులు ఉన్నారనే భరోసా కల్పించడం మరియు ప్రతి చోట పోలీసుల నిఘా ఉంటుందని సుస్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకోవడం ద్వారా అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిరోధించవచ్చునని, మరియు నిషేధిత వస్తువుల రవాణా మాదకద్రవ్యాల నియంత్రణ లక్ష్యంతో ఈ సోదాలు నిర్వహించడం జరిగిందన్నారు.

అనుమానాస్పద వ్యక్తులు,మరియు నేర చరిత్ర గలవారు,అక్రమ మద్యం మరియు గంజాయి కేసుల్లో గతంలో నిందితులుగా ఉన్నవారు, అలాగే రౌడీ-షీటర్ల నివాసాలలో ఈ తనిఖీలు చేపట్టాము.మరియు వారికి అక్కడే కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. గ్రామంలో ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి సైబర్ క్రైమ్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు,అత్యవసర సమయాల్లో ఉపయోగించాల్సిన టోల్-ఫ్రీ నంబర్ల గురించి అవగాహన కల్పించారు.ముఖ్యంగా మహిళల భద్రతకు ఉపయోగించవలసిన టోల్-ఫ్రీ నంబర్ల గురించి అనగా బాల్య వివాహాలకు సంబంధించి 1098 నంబర్‌కు, సైబర్ నేరాలకు సంబంధించి 1930 నంబర్‌కు, అలాగే అత్యవసర సహాయం కోసం 100/112 టోల్ ఫ్రీ నంబర్లకు కాల్ చేసి పోలీసు సహాయం పొందవచ్చునని తెలియజేయడం జరిగింది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
సోమవారం 29 జూన్ 2026

# రెండు చుక్కలు చిన్నారుల బంగారు భవితకు

**..0-5 సంవత్సరాలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు తప్పనిసరి.**

**..29, 30 తేదీల్లో మాప్-అప్ ద్వారా మిగిలిపోయిన పిల్లలందరికీ పోలియో టీకాలు.**

**..బస్ స్టాండ్, రైల్వే స్టేషన్లలో ప్రత్యేక పోలియో కౌంటర్లు.**

**..జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్, 28:**
రెండు పోలియో చుక్కలు చిన్నారుల బంగారు భవితకు ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పిలుపునిచ్చారు. ఆదివారం మూలసాగరంలోని ఎంఎస్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ శేషన్న, మెప్మా పిడి వెంకట దాసు, జిల్లా పల్స్ పోలియో నోడల్ ఆఫీసర్ రమేష్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి సుదర్శన్ బాబు, ప్రోగ్రామ్ అధికారులు శారద బాయ్, లక్ష్మీ ప్రసన్న, డా.ఎన్టీఆర్ ట్రస్ట్ కోఆర్డినేటర్ రూపేంద్రనాథ్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశం పోలియో రహిత దేశంగా ఉన్నప్పటికీ చుట్టుపక్కల దేశాల్లో అక్కడక్కడ పోలియో కేసులు నమోదవ్వడం వల్ల వాటి నుండి పిల్లలను రక్షించడానికి సంవత్సరానికి రెండు సార్లు జూన్, డిసెంబర్‌లో ఒకసారి ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరుగుతోందన్నారు. అందుకు గాను 0–5 సంవత్సరాలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలన్నారు. జిల్లాలో 2 లక్షల 38 వేల మంది చిన్నారులకు పోలియో చుక్కలు అందజేసేందుకు గాను 1320 చోట్ల పోలియో కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ప్రయాణాల్లో ఉన్న చిన్నారుల కోసం బస్ స్టేషన్స్, రైల్వే స్టేషన్స్ దగ్గర కూడా పోలియో చుక్కల కేంద్రాలు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. జ్వరం, జలుబు, విరేచనాలు ఉన్న పిల్లలకు కూడా ఈ టీకాలు వేయించవచ్చని, తల్లిదండ్రులు ఎలాంటి అపోహలకు తావివ్వకుండా, బాధ్యతగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత భారత్‌ను కాపాడుకోవడంలో భాగస్వాములు కావాలి అని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అదే విధంగా అత్యసర పరిస్థితుల్లో పోలియో కేంద్రాలకు వెళ్లలేని వారి కోసం ఈ నెల 29, 30 తేదీల్లో మాప్-అప్ కార్యక్రమం ద్వారా మిగిలిపోయిన పిల్లలందరికీ పోలియో చుక్కలు వైద్య సిబ్బంది ద్వారా ఇంటింటికి వచ్చి పోలియో చుక్కలు అందజేయడం జరుగుతోందన్నారు. వైద్య, ఆరోగ్య శాఖ, పంచాయతీ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, మున్సిపల్ శాఖలతో సమన్వయం చేసుకుంటూ జిల్లా అంతటా చిన్నారులకు అందజేయడం జరుగుతోందన్నారు.

# జూన్ 29న ప్రజా సమస్యల పరిష్కార వేదిక.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్ 28:**



జిల్లా ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించి, ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా అందించాలనే లక్ష్యంతో జూన్ 29వ తేదీ (సోమవారం) జిల్లా వ్యాప్తంగా "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టరేట్‌తో పాటు అన్ని రెవెన్యూ డివిజన్ కార్యాలయాలు, మండల పరిషత్ కార్యాలయాలు మరియు మున్సిపల్ కార్యాలయాల్లో ఒకేసారి నిర్వహించబడుతుందని తెలిపారు. కార్యక్రమాన్ని ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం వరకు నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను నేరుగా అధికారులకు సమర్పించవచ్చని, అలాగే **meekosam.ap.gov.in** వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా ఫిర్యాదులు నమోదు చేసుకునే అవకాశం కల్పించబడిందని తెలిపారు. సమర్పించిన అర్జీల పరిష్కార స్థితిని అదే వెబ్‌సైట్‌లో లేదా టోల్ ఫ్రీ నంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చన్నారు.అర్జీదారులు తమ సమస్యలకు సంబంధించిన వినతులను ముందుగా మండల, డివిజన్ లేదా మున్సిపల్ స్థాయి కార్యాలయాల్లో సమర్పించి, అక్కడ పరిష్కారం కాని అంశాలను మాత్రమే జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజల వినతులను స్వీకరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

# పిల్లల ఆరోగ్యానికి పోలియో చుక్కలు తప్పనిసరి.

**..ఈరోజు ఎవరైనా పోలియో చుక్కలు వేయించుకొనట్లైతే 29, 30 తేదీలలో తప్పనిసరిగా వేయించుకోవాలి. -జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్.**



**ఆంధ్ర ప్రగతి కర్నూలు, జూన్ 28:** జిల్లాలో 0 నుంచి 5 ఏళ్ల లోపు చిన్నారులకు తమ తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ తెలిపారు. ఆదివారం కర్నూలు నగరం ఏ క్యాంప్ లోని ఇందిరాగాంధీ స్మారక నగరపాలక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రంలో 0–5 సంవత్సరాలలోపు చిన్నారులకు జాయింట్ కలెక్టర్ పల్స్‌పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేసి చిన్నారుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేద్దామని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. 5 సం.లోపు చిన్నారులకు తప్పని సరిగా పోలియో చుక్కలు వేయించడం మనందరి బాధ్యత అన్నారు. పల్స్ పోలియో కార్యక్రమంలో 100 శాతం లక్ష్యాన్ని సాధించాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు.. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 1630 బూత్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రయాణంలో ఉన్న పిల్లలకు పోలియో చుక్కలు వేయుట కొరకు బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లలలో, ఎయిర్పోర్ట్ లలో 52 పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు. అదే విధంగా 33 మొబైల్ బూత్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒకవేళ ఎవరైనా ఈరోజు పోలియో చుక్కలు వేయించుకుని యెడల 29, 30 తేదీలలో డోర్ టు డోర్ వెళ్ళి మిస్ అయిన పిల్లలకు వైద్య బృందాలు పోలియో చుక్కలు వేసే విధంగా ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.
పల్స్ పోలియో కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా.భాస్కర్ రాజు, కార్పొరేటర్ పద్మలత, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ద

# మొక్కజొన్న రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి.

**సిపిఐ.. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్**



**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె జూన్ 28:**
ఆదివారం నాడు పలుకూరు గ్రామంలో రైతులతో కలిసి 30న జరిగే చలో విజయవాడ కార్యక్రమానికి రైతు తరలి రావాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఇవాళ రాష్ట్రంలో వరి పంట తర్వాత ఎక్కువ సాగు చేసే పంట మొక్కజొన్న మొక్కజొన్న పంటచేతికి వచ్చే సరికి ధర లేక రైతులు దళారులకు అమ్మి తీవ్రంగా నష్టపోతున్నారు పంట వచ్చే సరికి మద్దతు ధర ఇవ్వాలి బయట మార్కెట్లో తక్కువ ధరకు అమ్ముకొని నష్టపోయిన మొక్కజొన్న రైతులకు ప్రభుత్వ హామీ ప్రకారం ధరల వ్యత్యాస పథకం కింద ఎకరానికి 21000 చొప్పున చెల్లించాలని కోరారు అదే విధంగా ఉద్యాన పంటలకు మద్దతు ధర ఇవ్వాలి తోతాపూరి మామిడి ట న్నుకు రూ 18000 బంగినపల్లి మామిడి..కి 25000..జీడి మామిడి 80 కేజీల బస్తా 16000 కోకో గింజలు కిలో 1100 చొప్పున ప్రభుత్వమే కొనుగోలు చేయాలని సాగునీటి సౌకర్యాలు మెరుగుపరిచి సాగునీటి ప్రాజెక్టుల కాలువ నిర్మాణం చేపట్టాలి పంట కాలువలలో ఉన్న పూడిక గుర్రపు డెక్క తోడికాడలను తొలగించి ఎత్తిపోతల పథకాలకు మరమ్మత్తులు చేపట్టి చెరువుల ఆక్రమణలు తొలగించి కట్టలను బలోపేతం చేయాలి వ్యవసాయ సంక్షోభం వలన అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న ఒక్కో కుటుంబానికి 7 లక్షల చొప్పున పరిహారం అందించాలని 50 సంవత్సరాలు పైబడిన ప్రతి రైతుకు పదివేలు పెన్షన్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు ఈ సమస్యల పైన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఈనెల 30 తారీఖున చలో విజయవాడ కార్యక్రమం చేపట్టింది కావున అన్నదాత రైతన్నకు అండగా అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలపాలని ఈ ధర్నాలో రైతులు స్వచ్ఛందంగా పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని పలుకూరు గ్రామ రైతులకు పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శివయ్య రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి పలుకూరు సిపిఐ కార్యదర్శి బాలయ్య చిన్న బాలయ్య వెంకటేశ్వర్లు మధుశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ‘ఎస్ఐఆర్’లో ఓటర్లందరూ భాగస్వాములవ్వండి.

**- జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్.**

**- బీఎల్‌వోల పనితీరు పరిశీలన.**

**- సందేహాలుంటే నివృత్తి చేసుకోవాలి.**




**ఆంధ్ర ప్రగతి కర్నూలు టౌన్ జూన్ 28:**
ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతం పూర్తి చేసేందుకు ప్రతి ఓటరు భాగస్వామి కావాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పిలుపునిచ్చారు. ఆదివారం ఇందిరాగాంధీ మెమోరియల్ స్కూల్ సమీపంలో 100, 101, 102 పోలింగ్ బూత్‌ల పరిధిలో బిఎల్వోలు చేపడుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను జేసి, కర్నూలు నియోజకవర్గ ఈఆర్వో, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ.. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ఓటరు సందేహాలను అక్కడికక్కడే నివృత్తి చేయాలని బీఎల్‌వోలను ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను దశలవారీగా కాకుండా సాధ్యమైనంత వరకు ఒకే సందర్శనలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఓటర్లు అవసరమైన పత్రాలను వెంట తీసుకువస్తే ప్రక్రియ మరింత సులభంగా పూర్తవుతుందని తెలిపారు.కార్యక్రమంలో అసిస్టెంట్ ఈఆర్వో, డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయ, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి పాలనలో.. టీడీపీ కార్యకర్తకే అన్యాయమా..?

**..సొంత భూమిని కాపాడుకోవడానికి టీడీపీ నేత పోరాటం.**

**..పార్టీ కోసం పనిచేశాం.. ఇప్పుడు న్యాయం కోసం పోరాటం.**

**..సీఎం చంద్రబాబు,మంత్రి పవన్ కళ్యాణ్‌ను కలుస్తామని వెల్లడి.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా//మహానంది జూన్ 28:**
నంద్యాల జిల్లా మహానంది మండలం తమడపల్లి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ కార్యకర్త భాష్యం రామచంద్రుడు తన కుటుంబానికి చెందిన భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.ఈ మేరకు ఆయన ఆదివారం విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో పలు అంశాలను వెల్లడించారు. టీడీపీ ఆవిర్భావం నాటి నుంచి తమ కుటుంబం పార్టీకి అంకితభావంతో పనిచేస్తోందని,తమడపల్లి గ్రామంలో మూడు పర్యాయాలు సర్పంచ్ పదవిని నిర్వహించిన చరిత్ర తమ కుటుంబానికి ఉందన్నారు.పదవుల కోసం కాకుండా పార్టీ సిద్ధాంతాలను నమ్మి పనిచేశామని,అయితే ప్రస్తుతం అదే పార్టీ అధికారంలో ఉన్న సమయంలో తమ సొంత భూమి విషయంలో న్యాయం కోసం పోరాడాల్సి రావడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తమడపల్లి గ్రామంలో తమ కుటుంబానికి చెందిన భూమిపై హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన ఉషారాణి అనే వ్యక్తి కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు.ఆధ్యాత్మికత పేరుతో విగ్రహాలు ఏర్పాటు చేయడం,నిర్మాణాలు చేపట్టడం ద్వారా ఇతరుల భూములపై హక్కు సాధించేందుకు ప్రయత్నించడం సరైన విధానం కాదని పేర్కొన్నారు.దేవుడి పేరును ఉపయోగించి భూమి వివాదాలు సృష్టించడం సమంజసం కాదన్నారు.
ఈ భూమికి సంబంధించి తమకు అనుకూలంగా కోర్టు తీర్పులు వచ్చాయని,టైటిల్‌తో పాటు పర్మనెంట్ ఇంజక్షన్ ఆర్డర్ కూడా తమకు ఉందని భాష్యం రామచంద్రుడు తెలిపారు.అయినప్పటికీ ఆ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. భూమి యాజమాన్యాన్ని రాజకీయ ప్రభావం కాకుండా ప్రభుత్వ రికార్డులు,న్యాయస్థానాల తీర్పులే నిర్ణయిస్తాయని ఆయన పేర్కొన్నారు.ఈ వ్యవహారంలో ఎవరి ప్రమేయం ఉన్నా నిష్పక్షపాతంగా పూర్తి స్థాయి విచారణ జరిపి,తమకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.
త్వరలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని కలిసి పూర్తి వివరాలను వివరిస్తామని భాష్యం రామచంద్రుడు తెలిపారు.అలాగే ఈ భూ వివాదంలో ఉషారాణికి సహకరిస్తున్నారని ఆరోపిస్తున్న కొంతమంది అటవీ శాఖ అధికారుల వ్యవహారంపై ఉప ముఖ్యమంత్రి,అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు.ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.తమ భూమి,తమ హక్కు కోసం చివరి వరకు న్యాయపోరాటం కొనసాగిస్తామని భాష్యం రామచంద్రుడు స్పష్టం చేశారు.

# ఉమ్రా యాత్ర ముగించుకొని హైదరాబాద్ చేరుకున్న మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు సన్మానం.

**-సన్మానించిన నంద్యాల టిడిపి నాయకులు.**




**ఆంధ్ర ప్రగతి హైదరాబాద్, జూన్ 28:**
పవిత్రమైన ఉమ్రా యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకుని, హైదరాబాద్‌లోని తన నివాసానికి చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ శాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ని నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాస్ మరియు ఇమాముల సంఘం అధ్యక్షులు అంజాద్ బాషా సిద్దికి, చాబోలు టిడిపి యువ నాయకులు అజీజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ ని సాదరంగా ఆహ్వానించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారిద్దరూ మంత్రి ఫరూక్ కి ఉమ్రా యాత్ర విజయవంతమైనందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, పార్టీ నాయకులు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు ఉచిత కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడమే

# పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ లక్ష్యం..!

..శ్రీ గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి. -విజయవంతంగా 69వ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి మెగా వైద్య శిబిరం.









**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జూన్ 28:** నిరుపేద ప్రజలకు మెరుగైన కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడమే పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ లక్ష్యమని శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల అధినేత డాక్టర్ పి దస్తగిరి రెడ్డి పేర్కొన్నారు. పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి చారిటబుల్ సొసైటి ఆధ్వర్యంలో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ప్రజా వైద్యశాలలో నిర్వహించిన 69వ మెగా వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. కోవెలకుంట్ల తాలూకా సంజామల మండలం మంగపల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఆరోగ్యాన్ని అందించేందుకే పెద్దరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతినెల వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. నా తల్లి దండ్రులు ఇచ్చిన పదకరాల పొలంలో పెద్దిరెడ్డి ట్రస్ట్ తరపున ప్రజా వైద్యశాలను నిర్మించి అక్కడ పేదలకు వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రతినెల చివరి ఆదివారం రోజున పేదలకు వైద్య శిబిరంతో పాటు ఉచితంగా మందులు అందిస్తున్నట్లు తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో పాల్గొనే ప్రతి ఒక్కరికి తమ సొంత ఖర్చులతో ఉచితంగా భోజన వసతిని కల్పిస్తూ మంగపల్లె గ్రామంలోని ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్నట్లు చెప్పారు. 69వ మెగా వైద్య శిబిరంలో 1200 మంది రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు డైరెక్టర్ మౌలాలి రెడ్డి వెల్లడించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో గుండె జబ్బులు, బిపి, షుగరు , మోకాళ్ళ నొప్పులు, కంటివ్యాదులు, ఊపిరితిత్తుల వ్యాధులు, స్త్రీలకు సంబంధించిన వ్యాదులు, చెవి, ముక్కు, గొంతుకు సంబందించిన జబ్బులకు, దంతవ్యాదులు, చర్మవ్యాదులకు వైద్యసేవలు చేసి మందులను ఇస్తున్నామని తెలియజేశారు. కోవెలకుంట్ల సంజామల మండలం పరిసర ప్రాంతం ప్రజలందరూ శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేసుకున్నారు.




## నంద్యాలలోని హోటళ్లపై ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక తనిఖీలు.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ 28:** నంద్యాల పట్టణంలోని ఫరూక్ నగర్‌లో ఉన్న ఓ హోటల్‌లో విక్రయించిన చికెన్‌లో బొద్దింక కనిపించిందని వినియోగదారుడి నుంచి ఫిర్యాదు అందడంతో ఫుడ్ సేఫ్టీ జిల్లా అధికారి వెంకటరాముడు ఆకస్మికంగా హోటల్‌ను తనిఖీ చేశారు. తనిఖీల సందర్భంగా వంటగది పరిశుభ్రత, ఆహార పదార్థాల నిల్వ విధానం, వంట నాణ్యత, సిబ్బంది పరిశుభ్రత, హోటల్ లైసెన్స్‌లు, ఫుడ్ సేఫ్టీ నిబంధనల అమలు వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆహార పదార్థాల తయారీ, నిల్వలో పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని హోటల్ యాజమాన్యానికి సూచించారు.

ఆహార భద్రతా నిబంధనలను ఉల్లంఘించినట్లు తేలితే సంబంధిత హోటల్ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఫుడ్ ఇన్‌స్పెక్టర్ వెంకటరాముడు హెచ్చరించారు. ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన ఆహారం అందించడం ప్రతి ఆహార వ్యాపారి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ప్రజలు కూడా ఆహార నాణ్యతపై ఏవైనా సందేహాలు లేదా ఫిర్యాదులు ఉంటే వెంటనే ఫుడ్ సేఫ్టీ అధికారులకు సమాచారం అందించాలని అధికారులు కోరారు.

## ఉమ్రా యాత్ర ముగించుకొని వచ్చిన ఎన్ఎండి ఫిరోజ్ ను సన్మానించిన నంద్యాల ప్రముఖులు.



**ఆంధ్ర ప్రగతి హైదరాబాద్, జూన్ 28:** పవిత్రమైన ఉమ్రా యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకుని, హైదరాబాద్‌లోని తన నివాసానికి చేరుకున్న నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , నంద్యాల టిడిపి యువ నాయకులు బబ్లు ని నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాస్ మరియు ఇమాముల సంఘం అధ్యక్షులు అంజాద్ బాషా సిద్ధికి, చాబోలు టిడిపి యువ నాయకులు అజీజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్, బబ్లు గారిని సాదరంగా ఆహ్వానించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉమ్రా యాత్ర విజయవంతమైనందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, పార్టీ నాయకులు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీ నిమిషాంబా దేవి ఆలయానికి రూ.5 లక్షల భారీ విరాళం.

...ఆలయ అభివృద్ధికి ప్రముఖ వ్యాపారవేత్త గోళ్ళ రాజేష్ చేయూత



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 28:** నంద్యాల పట్టణంలోని శ్రీ నిమిషాంబా దేవి ఆలయ అభివృద్ధి కోసం ప్రముఖ వ్యాపారవేత్త, దాత గోళ్ళ రాజేష్ రూ.5 లక్షల భారీ విరాళాన్ని అందజేశారు. ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం కావాలనే ఉద్దేశంతో ఈ విరాళాన్ని సమర్పించినట్లు ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు మాధవ,సురేష్,విజయ్,వీరన్న,నాగేశ్వరరావు, సాయివర్మ గోళ్ళ రాజేష్‌కు ప్రత్యేకంగా కృతజఅభిప్రాయపడ్డారు. అమ్మవారి సేవలో భాగంగా అందించిన ఈ విరాళం ఆలయ అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అలాగే శ్రీ నిమిషాంబా అమ్మవారి కృపాకటాక్షాలు గోళ్ళ రాజేష్ పై ఎల్లప్పుడూ ఉండాలని ఆశీర్వదించారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు..చిన్నారులకు పోలియో చుక్కలు వేయించండి.

..ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 28 :** జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా నంద్యాల ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో ఆదివారం నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమంలో బీజేపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

ఈ సందర్భంగా అభిరుచి మధు మాట్లాడుతూ, పోలియో నిర్మూలన ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. 0 నుంచి 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. రెండు చుక్కలు చిన్నారుల ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు రక్షణ కవచమని పేర్కొన్నారు.

ప్రభుత్వం నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రజలు విజయవంతం చేయాలని, ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయించకుండా మిగిలిపోకుండా అందరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, వైద్యులు, సిబ్బంది, ఆశా కార్యకర్తలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.

EDITOR.PRINTED,PUBLISHED AND OWENED BY CHINNA MATHANGI SREENIVASULU AND PRINTED AT:JRD PUBLICATIONS, # 11-107, ABBAS NAGAR, DISTRICT- KURNOOL,ANDHRA PRADESH- 518002
AND PUBLUSHED FROM #24-100B, HARIJANAWADA, NANDYAL, ANDHRA PRADESH- 518501 RNI : APTEL/2023/89112, PHONE NO: 81211 33006, EMAIL ID : SREENIVAS.CM77@GMAIL.COM